క్లుప్తంగా

రైతు సంక్షేమమే ధ్యేయం



రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

లక్కవరపుకోట: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అన్నదాతకు అన్ని విధాలా అండదండగా ఉంటున్నారని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంగుబూడి గ్రామ రైతు భరోసా కేంద్రంలో రైతులకు రాయితీపై వరి విత్తనాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతుకు విత్తనాలు అందజేయాలని అధికారులకు సూచించారు. సర్పంచ్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ-1 గా బూసినాయుడు



బూసినాయుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయుడు, మండల విద్యాశాఖ సిబ్బంది

చీపురుపల్లి: మండలవిద్యాశాఖాధికారి-1గా ఎం.బూసినాయుడు నియమితులయ్యారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్ర నాయుడు, యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, సంఘ సభ్యులు, మండల విద్యాశాఖ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

వేపాడ: ఆతవ గ్రామంలో స చివాలయం, రైతుభరోసా కేంద్రం భవన ని ర్మాణాలను ఎంపీడీఓబి.ఎస్.ఎస్.కె.పట్నాయక్ సోమవారం పరిశీలించారు. భవన ని ర్మాణాలను త్వరగా పూర్తిచేయించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్, సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆయన సూచించారు. అంతకుముందు గ్రామ సచివాలయ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో అందిన అర్జీలకు త్వ రగా పరిష్కారం చూపాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

జామి: మండలంలోని జాగరం గ్రామంలో ఆర్యవైశ్య పేదలకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరుకులు, 15 మంది మహిళలకు చీర లు పంపిణీ చేశారు. విశ్రాంతి తీసుకునేందుకు గ్రామంలో పలు చోట్ల సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారు. వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధులు బండారు సీతామహలక్ష్మి , కీర్తన, సునీల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్‌ల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి



డీటీ సంతోష్‌కు వినతిపత్రం అందజేస్తున్న టూ వీలర్ మెకానిక్‌ల అసోసియేషన్ ప్రతినిధులు

చీపురుపల్లి: ద్విచక్ర వాహనాల మెకానిక్‌లు, వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక మెకానిక్, వర్కర్ల సంఘం ప్రతినిధులు పోతుల రాము,రామలక్ష్మణ్, త్రి నాథ్, నాని కోరారు. ఏపీ టూవీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు పట్టణంలో స్థానిక అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం డీటీ సంతోష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికశాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రమాద, సాధారణ మరణాలు చెందిన గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుంచి ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మెకానిక్‌లకు వెల్ఫేర్ బోర్డు ద్వారా శిక్షణ ఇప్పించాలని, రూ.3 లక్షల వరకు రుణం , 55 ఏళ్లు దాటిన ప్రతీ మెకానిక్‌కు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

గుర్ల: పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసు కోవాలని చీపురుపల్లికి చెందిన ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. మండలంలోని పెద్దబంటుపల్లి హైస్కూల్‌లో మొబైల్ లైబ్రరీని విద్యార్థుల కోసం సోమవారం అందుబాటులో ఉంచారు. పుస్తకపఠనంపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు.

ప్రజాసంక్షేమమే పరమావధి



లక్కవరపుకోట: మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



గంట్యాడ: పథకాల బుక్ లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

- 'గడప గడపకు మనప్రభుత్వం' లో ఎస్.కోట ఎమ్మెల్యేలు కడుబండి, అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

లక్కవరపుకోట: ప్రజాసంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మార్లాపల్లి గ్రామంలో సోమవారం' గడప గడపకు మనప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లారు. వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సీఎం జగన్ పాలన ఎలా ఉందని ప్రజలను ఎమ్మెల్యే ప్రశ్నించగా...పథకాల అమలు, అభివృద్ధి బేషుగ్గా ఉందని, మళ్లీ జగనే సీఎంగా ఉండాలని గ్రామస్తులు బదులిచ్చారు. విద్యారంగం అభివృద్ధికి, పేదపిల్లల చదువుల కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎంపీటీసీ లెక్కల గౌరమ్మ, నాయకులు లెక్కల వీరబాబు, కళిరెడ్డి శ్రీనివాసరావు, గండి పైడిరాజు, తూర్పాటి శివాజీ, పినిశెట్టి కిష్టప్పదొర, ఎస్.కె.మదీన,పెదిరెడ్ల వెంకటేష్, జగ్గన్నదొర, గేదెల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం

గంట్యాడ: విద్య, వైద్య రంగానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి.సూర్యనారాయణరాజు(సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని చంద్రంపేట గ్రామంలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం ' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో సీఎం జగన్ తీసుకువచ్చిన సంస్కరణలతో పాటు జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద పథకాల అమలుతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన పథకాల వల్ల ఎంతో మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇంజినీరింగ్, డాక్టర్ వంటి పెద్ద చదువులు చదువుకోగలుగుతున్నారని అన్నారు.ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, సర్పంచ్ చలుమూరి దేవి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు చలుమూరి వాసుదేవరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు లచ్చిరెడ్డి కృష్ణ, పి.నారాయణమూర్తి, కిలపర్తి అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



చీపురుపల్లి: వంగపల్లిపేట పాఠశాలలో గురువులకు వందనం చేస్తున్న విద్యార్థులు



గుర్ల: గూడెంలో సాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు



గజపతినగరం: మారుతీనగర్ కాలనీ షిర్డీసాయి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జామి:పావాడలో పూజలందుకుంటున్న సాయిబాబా



లక్కవరపుకోట: గొల్జాం షిర్డీసాయి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



లక్కవరపుకోట: జమ్మాదేవిపేటలో షిర్డీసాయిని దర్శించుకుంటున్న ఎంపీపీ శ్రీనివాసరావు



బొండపల్లి: దేవుపల్లిలో బాబాకు పూజలు చేస్తున్న భక్తులు



గజపతినగరం: ఎం.వెంకటాపురంలో అన్నప్రసాదానికి క్యూలో ఉన్న భక్తులు

గురుపౌర్ణమి వేడుకలను వాడవాడలా సోమవారం ఘనంగా నిర్వహించారు. షిర్డీ సాయిబాబా ఆలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబా విగ్రహాలకు భక్తులు క్షీరాభిషేకాలు చేశారు. చీపురుపల్లి పట్టణంలోని వంగపల్లిపేట ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులకు విద్యార్థులు పాదపూజ చేసి, ఆశీసులు తీసుకున్నారు. జామి మండలం కుమరాం గ్రామంలోని ఐశ్వర్య లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద గిరిప్రదక్షిణలు, స్వామివారి తిరువీధి నిర్వహించారు. పలు ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



జామి: కుమరాంలో లక్ష్మీనరసింహస్వామి ఊరేగింపు

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



సమావేశమైన ఎమ్మార్పీఎస్ నాయకులు

మెరకముడిదాం: ఈ నెలాఖరులో నిర్వహించనున్న 'హలోమాదిగ..చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రుద్రపోగు సురేష్‌మాదిగ పిలుపు నిచ్చారు. మండలంలోని ఉత్తరావల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ చీపురుపల్లి నియోజకవర్గ కన్వీనర్ కిల్లాడ సురేంద్ర ఆధ్వర్యంలో సన్నాహక సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ 29 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణకు 29 ఏళ్లుగా పోరాడుతున్నప్పటికీ ఫలితం దక్కడం లేదని అన్నారు. ఈనెలాఖరున 12 రాష్ట్రాల్లోని మాదిగలను అంతా ఒకతాటిపైకి చేర్చి ఉద్యమకార్యాచరణ రూపొందిచనున్నామని తెలిపారు. చీపురుపల్లి ఎంపీటీసీ దాలయ్య, మెరకముడిదాం ఎంపీటీసీ బోనెలగోపి, గర్భాం సర్పంచ్ గాబ్రియల్, నాయకులు నరేష్ , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'స్పందన'

బొండపల్లి: 'స్పందన'లో అందిన ప్రతి అర్జీకి సకాలంలో పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా చలం నాయుడు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం' స్పందన' కార్యక్రమం నిర్వహించా రు. ప్రజల నుంచి అధికారులతో కలిసి ఆయన వినతిపత్రాలు స్వీకరించారు. తహసీల్దార్ డి.ఎం.జి.ఎస్.ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో..

గజపతినగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 'స్పందన ' కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

నేటి కార్యక్రమాలు

శింగరాయిలో ప్రభుత్వ భవనాల ప్రారంభం

వేపాడ: మండలంలోని శింగరాయి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించనున్నారని పంచాయతీరాజ్ శాఖ ఏఈ ఆలీ సోమవారం తెలిపారు. మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

శింగరాయి, జాకేరులో 'జగనన్న సురక్ష'

మండలంలోని శింగరాయి, జాకేరు గ్రామ సచివాలయ పరిధిలో 'జగనన్న సురక్ష' కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.ఎస్.ఎస్.కె.పట్నాయక్ సోమవారం తెలిపారు. జాకేరులో ఎంపీడీఓ బృందం, శింగరాయిలో తహసీల్దార్ బృందం ఈ కార్యక్రమం నిర్వహించనుందని చెప్పారు.

అమ్మ ఒడి సంబరాలు

చీపురుపల్లి: మండల స్థాయి అమ్మ ఒడి సంబరం కార్యక్రమాన్ని మెట్టపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సోమవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభ మయ్యే ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని కోరారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ హాజరవుతారని చెప్పారు.

చినబంటుపల్లి, చెల్లాపురంలో 'జగనన్న సురక్ష'

మెరకముడిదాం: మండలంలోని చినబంటుపల్లి, చెల్లాపురం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.రత్నం సోమవారం తెలిపారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు హాజరుకానున్నారని, అలాగే మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే మండలస్థాయి అమ్మ ఒడి సంబరాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం చినబంటుపల్లి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమ నిర్వహించనున్నట్లు చెప్పారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

బొండపల్లి ఎంఈఓగా శోభారాణి



బాధ్యతలు స్వీకరిస్తున్న శోభారాణి

బొండపల్లి: మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)గా కె.శోభారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె బొబ్బిలి బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పని చేస్తూ ఎంఈఓగా పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇది వరకు ఇక్కడ ఇన్‌చార్జి ఎంఈఓగా పని చేసిన బూసినాయుడుకు చీపురుపల్లి బదిలీ అయ్యింది. ఎంఈఓ శోభారాణిని ఎంపీపీ చల్లా చలంనాయుడు,ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, రాచకిండాం పాఠశాల హెచ్ఎం టి.సన్యాసిరాజు ఎంఈఓ-2 అల్లు వెంకటరమణ అభినందించారు.

రూ.10 వేల పింఛన్ అందజేత



బాధితురాలికి రూ.10వేల పెన్షన్‌ను అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లిరూరల్: మండలంలోని కలిశెట్టిబడి గ్రామంలో సికిల్‌సెల్ అనేమియా వ్యాధితో బాధపడుతున్న తాళ్లవలస భవానికి ప్రభుత్వం పదివేల రూపాయల పింఛన్‌ను మంజూరు చేసింది. జూలై నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులను బాధితురాలికి వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవాని సికిల్‌సెల్ అనేమియా వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు తమకు తెలియజేశారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. మంత్రి, జెడ్పీ చైర్మన్, ఎంపీ చొరవతో బాధితురాలికి రూ. 10 వేల పెన్షన్‌ను మంజూరు చేసిందని చెప్పారు. స్థానిక నాయకులు బైరెడ్డి లక్ష్మణ,కలిశెట్టి పాపారావు,రెల్లి శివ,సువ్వాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు



దేవుపల్లి పీహెచ్‌సీ

బొండపల్లి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని, అన్ని వసతులూ ఉన్నాయని దేవుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గర్భిణులను ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేయకుండా ఇక్కడే ప్రసవాలు చేస్తున్నామని పేర్కొన్నారు. గజపతినగరం నియోజవర్గంలో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రజలకు వైద్యసేవలు సక్రమంగా, సకాలంలో అందుతున్నాయి. నియోజక వర్గంలో గజపతినగరం మండలం మినహా, బొండపల్లి,దత్తిరాజేరు, గంట్యాడ మండలాల్లో రెండేసి చొప్పున పీహెచ్‌సీలు ఉన్నాయి. అన్ని పీహెచ్‌సీల్లో గతంలో ఓపీ నమోదు 20 కావడమే కష్టంగా ఉండేది. ఇప్పుడు 50 నుంచి 60 నమోదు అవుతోంది. గజపతినగరంలో ఇదివరకు 30 పడకలు ఉన్న సామాజిక ఆస్పత్రిని ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రిగా స్థాయి పెంచింది. నూతన భవనాలకు సుమారు రూ.17 కోట్లు మంజూరు చేయగా.. మరో నెలరోజుల్లో భవన నిర్మాణాలు పూర్తి కానున్నాయి. సీహెచ్‌సీలో రోజుకు 300 నుంచి 350 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందిస్తున్నారు. ప్రభుత్వం నాడు–నేడులో భాగంగా ఆస్పత్రులను అభివృద్ధి చేసి, సదుపాయాలు కల్పిస్తోంది.

పేదపిల్లల భవిష్యత్ కోసమే 'అమ్మ ఒడి'

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొత్తవలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



వేపాడలో అమ్మఒడి నమూనా చెక్కును విద్యార్థుల తల్లులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

వేపాడ/కొత్తవలస: పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, పిల్లలకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి 'జగనన్న అమ్మ ఒడి' పథకం అమలు చేస్తున్నారని, విద్యపై వేల కోట్లరూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు తెలిపారు. వేపాడ, కొత్తవలస మండలస్థాయి అమ్మఒడి సంబరాలను ఆయా మండల కేంద్రాల్లోని ఉన్నత పాఠశాలల్లో వేపాడ ఎంఈఓ-2 బాలభాస్కరరావు, కొత్తవలస ఎంఈఓలు జి.శ్రీదేవి,బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలు గేళ్లలో విద్యారంగంపై ప్రభుత్వం రూ.66,722 కోట్లను ఖర్చుచేసిందని చెప్పారు. నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మారాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను అందుబాటులోకి తెచ్చి కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యాబోధన అందిస్తున్నామని పేర్కొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ఎడ్యుటెక్ బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు అందజేశామని, విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పాఠాలు చదువుకునే అవకాశం కల్పించామన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగా సర్కారు బడుల్లో విద్యార్థుల చేరికలు పెరిగాయని తెలిపారు. కొత్తవలసలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు మాట్లాడుతూ విద్యతోనే పేదరికాన్ని రూపుమాపవచ్చన్నది సీఎం జగన్ విశ్వాసమని, అందుకే విద్యారంగానికి ఆయన అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. అనంతరం విద్యార్థుల తల్లులకు నమూనా చెక్‌లను అందజేశారు. వేపాడలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.కస్తూరి, ఉత్తరాంధ్రపంచాయతీజోన్ ఇన్‌చార్జి ఎం.సత్యనారాయణ,.నెడ్‌క్యాప్ డైరెక్టర్ పద్మావతి, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, వల్లంపూడి సర్పంచ్ అంజలీదేవీ, ఎంపీటీసీ గాడి గంగతల్లి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, దుల్ల మహేష్ తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ బి.ఎస్.ఎస్.కె.పట్నాయక్, వెలుగు ఏపీఎం శ్రీనివాస్, హెచ్ఎం వల్లి, కొత్తవలసలో హెచ్ఎం సీహెచ్.ఈశ్వరరావు, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ,పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, సర్పంచ్ మచ్చ ఎర్రారామస్వామి, నాయకులు పల్లా భీష్మ, పి.ఎస్.ఎన్.పాత్రుడు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఉచితంగా ధ్రువపత్రాలు



దత్తిరాజేరు: ప్రజలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి



చీపురుపల్లిరూరల్: ఇటకర్లపల్లిలో మాట్లాడుతున్న మండల నాయకుడు అనంతం



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం మందిరవలసలో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ కుమార్



వేపాడ: కుమ్మపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు

దత్తిరాజేరు: ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా ఇంటివద్దకే అందిస్తున్నామని, పథకాలు అందని వారిని ఇంటింటా జల్లెడ పట్టి మరీ పథకాలు మంజూరు చేస్తున్నామని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతురాజేశ్వరి అన్నారు. రామచంద్రాపురం సచివాలయంలో సోమవారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' క్యాంపులో 120 మందికి ఫ్యామిలీ మెంబర్, కౌలుగుర్తింపు కార్డులు, కుల, ఆధాయ, ఇతర ధ్రువపత్రాలను ఉచితంగా అందజేశారు. వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, సర్పంచ్‌లు బేత శ్రీవేది,కంది పద్మావతి, మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు పాల్గొన్నారు.

ఉచిత సేవలు

చీపురుపల్లిరూరల్: 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను ఉచితంగా అందిస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. చీపురుపల్లి మండలంలోని గొల్లలములగాం, ఇటకర్లపల్లి సచివాలయాల పరిధిలో, గరివిడి మండలంలోని బొండపల్లి, ఏనుగువలస, మందిరవలస గ్రామాల్లో 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై వలంటీర్లు,గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు సోమవారం అవగాహన కల్పించారు. నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, వెంకటరమణ, రఘు, చీపురుపల్లి, గరివిడి మండలాల జేసీఎస్ కన్వీనర్లు సువ్వాడ అప్పలనాయుడు, పొన్నాడ కుమార్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

వేపాడ: కుమ్మపల్లి సచివాలయం పరిధిలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని విజయవంతంచేయాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, వలంటీర్లపై ఉందని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. కుమ్మపల్లిలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు 'జగనన్న సురక్ష'పై సోమవారం అవగాహన కల్పించారు. మండల జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, కె.ఆర్.పేట సర్పంచ్ బాలబాబు, మాజీ సర్పంచ్ పైడిబాబు, కుమ్మపల్లి సచివాలయ కన్వీనర్ నాడు శ్రీను పాల్గొన్నారు.

డిజిటల్ బోధనపై శిక్షణ

చీపురుపల్లి రూరల్(గరివిడి): ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనపై గరివిడి అవంతీ సెయింట్ థెరీసా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం శిక్ష ణ ఇచ్చారు. ఈనె 8వ తేదీ వరకు చీపురుపల్లి,గరివిడి,రేగిడి ఆమదాలవలస, వంగర, పాలకొండ, సంతకవిటి మండలాల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయునికి రెండు రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఎంఈఓలు పి.రామారావు,డి.అప్పన్న,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.